# మాయ మనుషులు



త్రిపురనేని రాంగోపాల్

"నా పేరు శంకరం. మావూరు యిక్కడికి చాలాదూరం, నేను ఈ వూరొచ్చి అప్పుడే ఒక పుష్కరం దాటపోయింది ..ఈ బొమ్మలు చూడండి, చాలా బాగున్నాయ్ కదూ . నేనే వేశాను. నేను చాలా గొప్పవాడ్నవుతానని మా అమ్మ, నాన్న, అంతా అంటుండేవాళ్ళు ."

అంతవరకూ తనచుట్టూ కూర్చున్న వాళ్ళకి చెబుతున్న శంకరం, ఏదో గుర్తొచ్చినవాడిలా, బొమ్మల్ని పక్కకువిసిరి "ఆరోజు చాలా చెడ్డరోజు దేవుడు చాలా చెడ్డవాడు " అన్నాడు ఆ మాట అంటున్నప్పుడు శంకరం కళ్ళల్లో నీళ్ళు తిరిగాయ్. గొంతు బొంగురు పోయింది

శంకరం భూమివైపు. ఆకాశంవైపు. ఆకాశంవైపు భూమివైపు చూపుల్ని మార్చి మార్చి చూస్తూ జుట్టు పీక్కున్నాడు

అంతకంతకూ శంకరం కళ్ళల్లో నీళ్ళు. మొహంలో బాధ పిచ్చిచూపులు ఎక్కువయ్యాయ్ కొరడాదెబ్బ తిన్నవాడిలా ఒక్కసారిగా లేచి నిలబడి "దేవుడు చెడ్డవాడు మనుష్యులు మోసగాళ్ళు అదిగో అమ్మా, నాన్న కాలిపోతున్నారు.. కాలిపోతున్నారు" అంటూ రోడ్డుమీదకురికాడు

శంకరం చుట్టూ కూర్చున్నవాళ్ళు. శంకరం పరిగె తినవె పే

స్తా నిలబడ్డారు వాడసలు తమనెందుకు ాడో, బొమ్మల్ని ఎందుకు చూపాడో, కి అలా ఎందుకు పరిగెత్తుకుంటూ ్యాడో అర్థంకాలేదు! అంతా అయో ంగా వుంది వాళ్ళకి

వాళ్ళ అయోమయాన్ని అర్థంచేసుకున్న కొట్టువాడు వాళ్ళను పిలిచి "ఆడంతే ు! మీలాంటి కొత్తోళ్ళకి ఆడిగూర్చి ్కగా సెప్పుకుంటాడు, మద్దెలో ఆడికి అమ్మా అయ్యా గుర్తొస్తారో ఏమో, ా అరుసుకుంటూ పోతాడు ఆడు సానా స్తిమంతుడు బాబూ! పెద్దోళ్ళ కుండాల్సిన ివంతా ఆడికాడుంది పాపం! పిచ్చిగానీ ్కకపోతే మారాజులా బతికేవాడు" ంటూ శంకరం కథంతా చెప్పాడు ంకరం కథవిన్నవాళ్ళు వాడి గురించి ొన్ని నిమిషాలు జాలిపడి కొన్నినిమిషాలు ాధపడి, బస్సు రాగానే వెళ్ళిపోయారు

శంకరం పిచ్చివాడిగా హైద్రాబాద్ చేరి ుష్కరం దాటినమాట నిజమే! వాడు ెప్పేవేవీ అబద్ధాలుకావు! వాడు మాట్లాడే ప్రతిమాట నిజమే! వాడి చేష్టల్నిబట్టి పిచ్చి ాడిగా గుర్తుపట్టగలిగారు అక్కడి జనం హైద్రాబాద్ చేరకముందు వాడిదేవూరో ివరికీ తెలీదు వాడంతకుముందు పిచ్చివాడో ాదో కూడా అక్కడివాళ్ళకు తెలీదు ాలా రోజులుగా వాడు ఆ సెంటర్లోనే ఉంటున్నట్టు మట్టుకు చాలా మందికి తెలుసు ఫుట్‌పాత్‌కి పక్కగావున్న ఖాళీ ాగంలో వాడు రాత్రంతా గడుపుతాడు పొద్దున్నంతా ఎక్కడ తిరిగినా చీకటిపడే వేళకి అక్కడికి చేరుకుంటాడు ఒక్కొక్క ... రోజంతా కూడా అక్కడే గడిపేస్తాడు రాత్రి పది దాటేవరకూ వాడు ఒక్క నిమిషం కూడా ఖాళీగా వుండడు-బొమ్మలు గీస్తాడు, ఏదో ఒకటి చదువుతాడు తనని ఏడిపించి నవ్వుకునే పిల్లల్ని తిట్టుకుంటూ పడుకుంటాడు

అక్కడివాళ్ళు శంకరం గురించి చాలా కథలు చెప్పుకుంటారు ప్రచారంలోవున్న కథమట్టుకు ఇది శంకరం వాళ్ళు కొద్దో గొప్పో వున్నవాళ్ళేనట శంకరం తల్లితండ్రులకి శంకరం ఒక్కడే సంతానమట అన్నిగారాలు తీర్చుకుంటూ, శంకరం శ్రద్ధగా చదువుకొనే వాడట వాడు స్కూల్‌ఫైనల్ చదువుకొనేరోజుల్లో పగ వాళ్ళెవరో వాళ్ళుండే పాకని తగలబెట్టారట ఆ మంటల్లో శంకరం తల్లి తండ్రీ తగలపడిపోయారట గారాబంగా పెరిగిన శంకరం తల్లీ దండ్రీ మంటల్లోపడి చావడం ప్రత్యక్షంగా చూడడంతో పిచ్చి వాడుగా తయారయ్యాడట

"ఇదిగో నరసింహం! ఒక కిళ్ళీకట్టు, నాలుగు తీపి కిళ్ళీలు కూడా కట్టు కాస్త కొబ్బరిఎక్కువగావెయ్ సున్నం ఎక్కువగా వేసేవ్ పిల్లలనోళ్ళు పొక్కుతాయ్" హడావుడి చేయకపోతే-తను ఆఫీసర్ని కాదన్నట్టు ఫీలవుతాడాయన నరసింహం కిళ్ళీలు కడుతూవుంటే ఏం తోచకుండా వుందాయనకి శంకరం వుండే వైపుకి చూశాడు అక్కడ శంకరం లేడు

"అవునూ! ఈ శంకరం గాడేడీ?" అడిగాడాయన "ఇంతదాకా ఈడే వుండాడు బాబూ ఇందాకటే మా అమ్మ, నాన్నను కాపాడమంటూ లగెత్తిపోయాడు ఎక్కడి

కెళ్ళినాడో, ఏమో? ఆఫీసరు బాబూ! అడికి రోజురోజుకి పిచ్చి ముదురుతున్నాది బాబూ!'' అవుననిపించింది ఆఫీసరు బాబుకి తను ఈ వూరొచ్చిన కొత్తల్లో వాడు ఇన్ని కూతలు కూసేవాడూకాదు, ఇన్ని అరుపులు అరిచేవాడూకాదు వాడిచుట్టూచేరి ఏడిపించే పిల్లలూ, అదిచూసి వినోదించే పెద్దమనుషులూ, వాడిపిచ్చి అంతకంతకూ ఎదిగిపోవడానికి కారణమనుకున్నాడు ఆఫీసరు బాబు

''నిజమేరా! రోజురోజుకీ వాడిచుట్టూ చేరి అల్లరిచేసేజనం ఎక్కువవుతున్నారు! వెధవది వాడికి వున్న మతిగూడా పోగొడుతున్నారు వాడి పిచ్చిగానీ కుదిరితే ఈ దేశాన్ని ఓ వూపు వూపుతాడు ఎన్ని ఆలోచనలురా ఆవెధవకి, ఎంత చక్కటి బొమ్మలు గీస్తాడా పిచ్చివెధవ ఎన్నాళ్ళనుంచో వాడ్ని పిచ్చాసుపత్రిలో జేరిపిద్దామనుకున్నాను కానీ నాకున్న పనులవల్ల కుదిరి చావడంలేదు'' ఆఫీసరుబాబుకి తనకి వున్న ఎల్లన్నీ గుర్తొచ్చాయ్ తను కొందరికి వుద్యోగం యిప్పిస్తానన్నాడు వాళ్ళు తనకి ''కానుకగా'' కొంత డబ్బిచ్చారు వాళ్ళకి తిరిగి కానుకగా తను వుద్యోగాలిప్పించాలి పెద్దాడ్ని డొనేషన్‌కట్టి మెడిసన్ చదివించాలి పెద్దమ్మాయి కాలేజీలో చేరింది, ఖరీదైన చీరలు కొనాలి పెళ్ళాం కారుకొనమని పోరు పెడుతూంది-యివన్నీ గుర్తొచ్చే టప్పటికి ఆఫీసరుగారి మొహంలో రంగులు మారేయ్ ''మా బాధలు, బాధ్యతలూ మీకు చెప్పినా అర్ధంకావురా మీరెవరయినా తీసుకువెళ్ళి వాడ్ని హాస్పిటల్‌లో జేర్పించండి నే నోరికమండేషన్ లెటరు రాసియిస్తాను'' అన్నాడు ఆఫీసరు బాబు

నరసింహం 'సరే' అన్నట్టు తలూపి కిళ్ళీలను అందించాడు ఒక కిళ్ళీ దవడ క్రింద నొక్కిపట్టి, మిగిలిన కిళ్ళీలను జేబులో కుక్కుకొని, పక్కగావున్న బస్‌స్టాప్‌మీదగా నడచి వెళ్ళిపోయాడు ఆఫీసర్‌బాబు

''ఏదో కూస్తున్నాడు ఆఫీసరు ప్రబుద్ధుడు-ఏమిటంట?'' పక్కగా నిలబడివున్న గుమాస్తా నరసింహం దగ్గరకువస్తూ అడిగాడు

అతడి ధోరణి తెలిసిన నరసింహం జవాబు చెప్పకుండా తనపని తను చూసుకోసాగాడు,

''నువ్వు చెప్పకపోయినా తెలుసుకొనే మేధాశక్తి నాకున్నది ఈ శంకరంగాడ్ని పీడేదో వుద్ధరిస్తానంటున్నాడు కమా?''

నరసింహం జవాబు చెప్పలేదు తనపని తను చూసుకోసాగాడు

''వాడివల్లా, వాడి అయ్యవల్లా ఇలాంటి పనులు జరగవురా ఈనాడు ఈ వ్యవస్థ రథ చక్రాలక్రింద శంకరం లాంటివాళ్ళు ఎందరో బలై పోతున్నారు ఈ వ్యవస్థ యినపహస్తాలు, ఇలాంటి తమ్ముళ్ళనెందర్నో నలిపేస్తోంది అవునంటావా?''

నరసింహం జవాబు చెప్పలేదు అర్ధం కావటం లేదన్నట్టు మట్టుకు చూశాడు

''నీకు అర్ధం కాదురా నువ్వు ఈ వ్యవస్థలోవున్న అజ్ఞానాన్ని నీలో నింపుకుని బ్రతుకుతున్నావ్ ఇవన్నీ ఎందుకులే,

నేను శంకరంగాడ్ని బాగుచేయించితీరతాను బాగుచేయించి ప్రపంచంలోవున్న మేధావులందరికంటే గొప్పవాడ్ని చేస్తాను నేను చెయ్యనక్కర్లేదులే, వాడి తెలివితేటలవల్ల వాడే ఆ మేధావులందర్నీ మించిపోతాడు అవునంటావా?''

పళ్ళు బయటపడేట్టు నవ్వాడు నరసింహం

''నవ్వకురా! నేను చెప్పింది చేయలేకపోతున్నానంటే దానికి కారణం, ఈ మనుషుల్లో బలిసిన అసమర్థత నాలోనూ ప్రవేశించింది ''

నరసింహం లేచి నిలబడి, బిత్తర చూపుల్తో, భయం భయంగా పని చూసుకోసాగాడు

నరసింహం భయాన్ని గ్రహించిన గుమాస్తా ''ఓహో! అదా నీభయం ఆ కౌన్సిలర్‌సాబ్ అంటే మనకూ పడదు ఒక చార్మినార్ ప్యాకటివ్వు'' అన్నాడు ''బకాయి చాలా పెరిగి పోతుంది బాబు'' సిగిరెట్ ప్యాకట్టందిస్తూ అన్నాడు నరసింహం

'ఇస్తాలేవోయ్! నేను ఎక్కడికయినా పారిపోతానా'' అంటూ లౌక్యాన్ని ప్రదర్శిస్తూ, అందంగా ఒకనవ్వు నవ్వి అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు గుమాస్తా

నమస్కారంపెట్టిన నరసింహం నమస్కారాన్ని కళ్ళతో అందుకున్నారు కౌన్సిలరుగారు


''నాయనా నరసింహం, శంకరం ఎటు వెళ్లాడు'' కౌన్సిలర్‌గారు ప్రతిపదాన్ని ఒత్తి ఒత్తి పలుకుతూ అడిగారు

''ఇందాకటే పిచ్చిగా అరుసుకుంటూ రోడ్డుమీదకు పడి పోయాడు బాబు'' ఎక్కడ పడకూడనిమాట పడుతుందోనని భయం భయంగా జాగ్రత్తగా జవాబిచ్చాడు నరసింహం

''నాయనా నరసింహం, దేవుడు శంకరంపైన ఇంకా దయ చూపటం లేదు ' ప్రతిరోజు శంకరంతోపాటు దేవుడ్ని తలుకోపోతే-దేవుడ్ని మరచిపోతున్నట్టూ, మనుషుల వాగోగుల్ని మరచిపోయి సంఘవిద్రోహి అయినట్టూ. ఫీలవుతారు కౌన్సిలర్‌గారు

మళ్ళీ అందుకున్నారు ''కరుణామయుడైన భగవంతుడు శంకరానికి పాదరసంలాంటి తెలివినిచ్చాడు కానీ ఏం లాభం దాన్ని వాడు ఉపయోగించుకోకుండా పిచ్చివాడ్ని చేశాడు ఏమిటో అతగాడి లీలలు మానవ మాత్రులమయిన మనకర్థంకావ్. ఏమంటావ్?'' అవునన్నట్టు, అతి వినయంగా తలూపుతూ, కిళ్ళీ నందించాడు నరసింహం

కిళ్ళీనందుకొని, దవడక్రింద నొక్కిపట్టి రోడ్డువైపుకి చూశారు కౌన్సిలర్‌గారు. సైకిళ్ళు, రిక్షాలు, కార్లు, బస్సులు వేగంగా పోతున్నాయ్ కొందరు మనుషులు వాటిలాగే యాంత్రికంగా నడుస్తూ వెళుతున్నారు కుర్రాళ్ళు వింత వింత డ్రస్సులేసుకుని పక్కగా బస్‌స్టాండ్ చుట్టూ తిరుగుతున్నారు ఈ ప్రపంచంలో ఏ సమస్యలూ లేనట్టు కొందరు హుషారుగా, ప్రపంచంలోని సమస్యలన్నీ తమకే వున్నట్టు మరికొందరూ నడుస్తూ వెళు



జగపతివారి రంగుల చిత్రం 'మంచి మనుషులు' లో మంజుల, జగ్గయ్య, శోభన్‌బాబు. కథానాయకుడిగా నటించే యీ చిత్రానికి నిర్మాత, దర్శకుడు వి. బి. రాజేంద్రప్రసాద్.

తున్నారు ఆ నిమిషాన ప్రతి దాంట్లోనూ, ప్రతి మనిషిలోనూ స్వార్ధమే కనబడింది కౌన్సిలర్‌గారికి

కౌన్సిలర్‌గారు ఒకసారి ఆకాశం వైపుకి చూసి, నరసింహం వైపుకి తిరిగి "ఈ ప్రపంచంలో రోజురోజుకీ స్వార్థం పెరిగిపోతున్నట్టే, శంకరంగాడి పిచ్చి పెరిగిపోతోంది లాభంలేదు వాడ్ని పిచ్చాసుపత్రిలో చేర్పించాలి ఈమాట నేను మున్సిపల్ కౌన్సిలర్ అయినప్పట్నుంచీ అనుకున్నాను కానీ కాలం కలసి రావటం లేదు" అంటూ నోట్లో వూరిన వుమ్మిని పక్కగా వూసి, "నిన్న గట్టిగా అనుకున్నాను వాడ్ని ఆసుపత్రికి తీసుకెడదామని కానీ మా యింటి పక్కగావున్న చెత్తకుండీని వీధి చివరికి తరలించడంతో నిన్నంతా సరిపోయింది దవడక్రింద నలిగిన కిళ్లీని మరోసారి నమిలి పక్కగా వూసి "ఈవేళ వీధి చివర్న ఇల్లుగల వాళ్ల వచ్చి ఆచెత్త కుండీని అక్కడ్నుంచీ తొలగించమన్నారు దాన్ని అక్కడ్నుంచీ తీయించి పక్క వీధిలో వేయించాను. రేపు కుదరదు మా ఆఖరివాడ్ని ఆసుపత్రికి తీసుకెళ్ళాలి వెఱ్ఱి వెధవకి గోరు తెగింది"

కౌన్సిలర్‌గారికి ఆఖరు మాటలంటున్నప్పుడు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయ్ 'చిట్టితండ్రి, ఎంత బాధ పడుతున్నాడో, అది గాని గోరుచుట్టు అవుతుందేమో, రేపు ఆసుపత్రికి ఎందుకు యింటికెళ్ళగానే డాక్టరుకి ఫోను చేసి పిలిపిస్తే సరి' అనుకున్నారు కౌన్సిలర్‌గారు బాధగా తనవైపే చూస్తున్న నరసింహంతో "ఈ బాధలూ బరువులూ, బాధ్యతలూ, ఈ ప్రజాసేవ పగవారికి కూడా వద్దురా నరసింహం, ఎన్నని మేం చేయగలం? శంకరంగాడి విషయంలో మీరుకూడా బాధ్యత తీసుకోవాలి."

కౌన్సిలర్‌గారి మాటలకి అలవాటుగా 'సరే' నన్నట్టు తలూపాడు నరసింహం వెళతానన్నట్టు కళ్ళతోచెప్పి అక్కడ్నుంచీ పక్కవీధిలో వున్న యింటివైపుకి దారి తీసారు కౌన్సిలర్‌గారు

"ఓబీడి కట్టివ్వరా నర్సిగా" శంకరం అన్నాడు

శంకరం వైపుకి చూశాడు నరసింహం కళ్లు ఎఱ్ఱగా వున్నాయ్ బాగా అలసి పోయినట్టున్నాడు మనిషి

"ఎక్కడికి పోయావురా?" అడిగాడు నరసింహం.

"చాలా దూరం పోయా వూరంతా తిరిగాను నర్సిగా ఈ మనుషులు చెడ్డోళ్ళురా, దొంగలూ, మోసగాళ్ళురా అమ్మా, అయ్యా కాలిపోతున్నారని ఎంత అరచినా వినిపించుకోలే అవతల మనుషులు కాలి బుగ్గి అవుతుంటే, వాళ్ళ విషయం చూసుకునే వాళ్లు మనుషులా-రాక్షసులా? తినే అన్నంలో మట్టిపోసే నీచులా వీళ్లు ఛూత్" తిట్టుకుంటూ తనుండే చోటుకి వెళ్ళిపోయాడు శంకరం,

నరసింహానికి శంకరాన్ని చూస్తే జాలేసింది. తన ఈడువాడు, తను అనుభవించే సుఖాలన్నీ అనుభవించాల్సిన వాడు. ఏసుఖం అనుభవించకుండా వాడు పడే బాధల్ని తలచుకొని బాధ పడ్డాడు నరసింహం.

"ఆ బుఱ్ఱనిండా ఆలోచన్లే అంత తెలివిచ్చినాడికి, పిచ్చికూడా ఎందుకు ఫెట్టాడో దేవుడు" అనుకున్నాడు నరసింహం నరసింహానికి దేవుడు చేసే పన్లేవీ అర్ధంకావ్ తెలివిచ్చిన వాడికి పిచ్చినెందకిస్తాడో తెలివిలేనివాడికి అన్ని సుఖాల ఎందుకిస్తాడో. పిచ్చివున్న వాడ్ని బాగ చేయించి మంచివాణ్ణి చేద్దామనుకుంటే తనెందుకు అడ్డుపడి జరగనివ్వడో ఈ విషయంలో మట్టుకూ, దేవుడంటే మహ చెడ్డకోపం నరసింహానికి

నరసింహం శంకరంవైపుకి చూశాడు శంకరం బొమ్మ గీసుకుంటున్నాడు.

శంకరం తను కొత్తగా గీసుకున్న బొమ్మల్ని చూసుకుని ఆనంద పడిపోయాడు తను కొత్తగా గీసుకున్న బొమ్మని రకరకాల కోణాల్లో చూసుకుని మురిసిపోయాడు చూసిన బొమ్మనే చూస్తూ తృప్తిగా నవ్వుకుంటూ హృదయానికి హత్తుకొని తనని తాను మరచిపోయాడు శంకరం చేతిలో బొమ్మని లాక్కొని, ఒక కుర్రాడు శంకరాన్ని ఆటలు పట్టించసాగాడు శంకరం ఎంత బ్రతిమాలుకున్నా బొమ్మ నివ్వలేదు కుర్రాడి చేతుల్లో నలిగిపోతూ వున్న బొమ్మను చూస్తున్న శంకరానికి ఒళ్ళంతా సూదులు పెట్టి గుచ్చుతున్నంత బాధవేసింది బ్రతిమాలి విసుగెత్తిన శంకరం "పురుగులు పడి చస్తావురా? నా బొమ్మ నాకివ్వరా!" అంటూ ఏడవడం మొదలు పెట్టాడు శంకరం ఏడుపుకి మరీ రెచ్చిపోయిన ఆకుర్రాడు బొమ్మమీద కొన్ని పిచ్చిగీతలు గీసి శంకరం దగ్గర పడేసి పారిపోయాడు క్షణం క్రితం తను గీసుకొన్న బొమ్మ ఆకారం చెడి ఆ విధంగా తయారవ్వటం చూసేటప్పటికి గుండెల్లో

గునపం దిగినట్టనిపించింది శంకరానికి

ఆ బాధని భరించలేక పోయాడు. సహించలేక పోయాడు పక్కనేవున్న పెద్ద రాయిని తీసుకొన్నాడు. తన ఒంట్లో వున్న బలాన్నంతనీ చేతుల్లోకి తీసుకొని తన బొమ్మ ఆకారాన్ని పిచ్చిగీతల్తో అసహ్యంగా తయారుచేసిన కుర్రాడి వెనుక పరిగెత్తాడు.

ఆపరుగు ఎంతో దూరం సాగలేదు. రోడ్డుమీద కుప్పపోసివున్న రాళ్ళమీద పడిపోయాడు సంవత్సరం కింద రోడ్డు బాగుచేయించడానికి పోసిన రాళ్ళవి పడిపోయిన శంకరం నవ్వాడు, ఏడ్చాడు, అరిచాడు అప్పటికే శంకరం చుట్టూ చాలామంది చేరారు శంకరం ఏడ్పులకి, అరుపులకి, కేకలకి నవ్వుకుంటూ వున్నారు

వాళ్లు నవ్వుకుంటున్నారు శంకరాన్ని ఎరిగివున్న ఒకడు శంకరాన్ని అక్కడ్నించి తప్పించాడు

కిళ్లీకొట్టు దగ్గర చాలామంది వున్నారు

వాళ్ళందరికీ జరిగిన సంగతి చెప్పాడు అతను.

మరోసారి అందరూ జాలి పడ్డారు బాధ పడ్డారు వాళ్లలో ఒకడన్నాడు ''లాభం లేదు, ఇక లాభం లేదు, వీడ్ని పిచ్చాసుపత్రిలో జేర్పించాలి, రేపు తప్పకుండా జేర్పించాలి''

''అవును రేపు తప్పకుండా చేర్పించాలి''చాలా పెదవులు కదిలాయ్, తలలు ఆడించాయ్

ఆతరువాత చాలాసేపు, చాలా మాటలు శంకరంమీదే సాగాయ్

వెళుతూ, వెళుతూ అందరూ ఒక్కమారుగా అనుకొన్నారు.

''ఏం చేయగలం వాడి పిచ్చి కుదరడానికి. మన ప్రయత్నాలు మనం చేస్తూనే వున్నాం కానీ వాడికి కాలం కలిసిరావటం లేదు మన కార్యం నెరవేరటం లేదు, దేవుడు దయ చూడటం లేదు'' అని

శంకరం ఏడుస్తున్నాడు, తను గీసుకొన్న, ఆకారం చెడిన బొమ్మని చూసుకొంటూ ఆబొమ్మ రంగులు చెడి అసహ్యంగా తయారైంది ★

